వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకుల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 21: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ నాయకుల సన్నాహక సమావేశానికి పార్టీ నేతలు, కార్పొరేటర్లతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి 50వేల కంటే ఎక్కువ మెజారిటీ వచ్చిందని అన్నారు. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరిచే స్థితిలో ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి మభ్యపెట్టే అవకాశం ఉందని, ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బద్దం పరశురాంరెడ్డి, అనిల్‌కిశోర్, ఉపేందర్ రెడ్డి, వీఎస్ రాజు, లోకేశ్, వీణ, నిర్మల, జార్జి, రాజేందర్, అరుణ్, సాయిరాం, సింధు, శీరంగిరి, ప్రశాంత్, దేవయ్య గౌడ్, అనంత, ప్రభాకర్, ముత్యాలు, లింగమ్, ఈశ్వర్‌గౌడ్, వీరేశ్, విజయశేఖర్, జనార్ధన్, బాలి, సురేశ్, రామకృష్ణ, సోమయ్య, కలాసి పాల్గొన్నారు.

నేడు సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

కీసర, జనవరి 21: అయోధ్యలో శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని కీసరలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం కీసరలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉదయం 5 నుంచి 7గంటల వరకు స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ తెలిపారు. అయోధ్యలో జరిగే శ్రీ రామ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాన్ని తిలకించే విధంగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు.

నేడు కీసరలో రుద్రాభిషేకం

కీసర, జనవరి 21: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామివారికి సోమవారం గర్భాలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం తరపున పూర్తి ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలిపారు.

బీఆర్ఎస్ సన్నాహక సమావేశం..

పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ సన్నాహక సమావేశం అనంతరం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పోచారం నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 21: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం ఆదివారం పోచారంలో నిర్వహించారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పోచారం మున్సిపాలిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. బీఆర్ఎస్ గెలుపుకోసం పార్లమెంట్ నియోజకవర్గంలో తీసుకోవల్సిన చర్యలు, ప్రణాళికలపై చర్చించారు. మున్సిపాలిటీల నుంచే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్ల శాతం పెరిగేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చర్లపల్లి డివిజన్ శివసాయినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, జనవరి 21 : స్వయం ఉపాధి పథకాలతో యువత ముందుకు సాగడం హర్షణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివసాయినగర్ ప్రధాన రహదారిపై జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో గతంలో నిరుద్యోగ యువత కోసం పోటీ పరీక్షలకు బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. త్వరలో బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు ఎంపెల్లి పద్మారెడ్డి, నాగేంద్ర, బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, తాళ్ల వెంకటేశ్‌గౌడ్, లక్ష్మీనారాయణ, సారా అనిల్, గంప కృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలి..

శామీర్‌పేట, జనవరి 21 : పర్యావరణ, పారిశుధ్యం పాటించి కాలనీని ఆదర్శకాలనీగా తీర్చిదిద్దాలని కౌన్సిలర్ పూజ భరత్ సింగ్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని శ్రీవెంకటేశ్వర టౌన్‌షిప్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ముఖద్వారాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర టౌన్‌షిప్ అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, కోశాధికారి లక్ష్మణ్‌గౌడ్, సభ్యులు పవన్ సుత్రా, ప్రకాశ్, వాసుదేవ్ నాయర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాలిటీలోని ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న పూజ భరత్‌సింగ్

నేడు అలియాబాద్‌లో సీతారాముల కల్యాణం

శామీర్‌పేట, జనవరి 21 : ప్రతి ఊరు ఒక అయోధ్య కావాలని అలియాబాద్ హనుమాన్ భక్త బృందం కోరింది. అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం అలియాబాద్ గ్రామంలోని శ్రీరామచంద్రస్వామి ఆలయంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీతారాముల కల్యాణం, అన్నదానం, మూలవిరాట్ ఊరేగింపు, భక్తి కీర్తనలు, పలు ప్రదర్శనలు ఉన్నాయన్నారు. భక్తులకు అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను అందజేశారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తెలిపారు.

లెనిన్ ఆశయ సాధనకు కార్మికులు కృషి చేయాలి

చర్లపల్లి, జనవరి 21 : మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో సోషలిస్టు విప్లవ రథసారధి వీఐ లెనిన్ శత వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లోని ఎన్వీ భాస్కర్ రావు భవనంలో లెనిన్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కులు సాధించే పోరాటంలో లెనిన్ దిక్సూచిగా నిలిచారని, మొదటి సోషలిస్టు విప్లవం జయప్రదం చేసి సోవియట్ యూనియన్‌లో కార్మిక రాజ్యాన్ని స్థాపించారన్నారు. లెనిన్ ఆశయ సాధన కోసం కార్మికులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

నాగారం మున్సిపాలిటీ పరిధి, 7వ వార్డులోని శివసాయి గార్డెన్‌లో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కౌన్సిలర్ సబితా ఆంజనేయులు గౌడ్ – మేడ్చల్ కలెక్టరేట్

నాగారంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 21 : నాగారం మున్సిపాలిటీలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా సామాన్య ప్రజలకు అందుతున్న సేవలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమకు జరిగిన లబ్ధిని కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు నాగేశ్ గౌడ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, పంగా హరిబాబు, కో ఆప్షన్ సభ్యులు షఫీ, మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, నోడల్ ఆఫీసర్, కెనరా బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అనురాగ్ అధ్యాపకుడికి విశిష్ట అధ్యాపక అవార్డు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21 : నైపుణ్యవంతులైన అధ్యాపకులు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విద్యా సంస్థల చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. మండల పరిధి అనురాగ్ యూనివర్సిటీ ఆంగ్ల భాష అధ్యాపకులు, ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మహీపతి శ్రీనివాస్ రావుకు అంబిషన్స్ కెరీర్ కౌన్సిల్ సంస్థ ఉత్తమ విశిష్ట అధ్యాపక అవార్డును ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబిషన్స్ సంస్థ ప్రతినిధులతో పాటు యూనివర్సిటీ సీఈవో సూర్యదేవర నీలిమ, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్, జనవరి 21 : మేడ్చల్ పట్టణానికి చెందిన విద్యార్థులు ఆదివారం నగరంలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే కిలాడీ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపారు. మేడ్చల్‌కు చెందిన యూనివర్సల్ 369లో శిక్షణ పొందిన విద్యార్థులు పలు విభాగాల్లో బంగారం, రజతం, కాంస్య పతకాలను సాధించారు. కృపారాణి, వినీషా, అమూల్య, మనోజ్ఞ, మైథిలి, వరుణ్‌తేజ్, రిషి, గోవింద్, వీరభద్ర, కృష్ణప్రియ, తదితరులు పతకాలను సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులను ఏషియన్ గ్రాండ్ మాస్టర్ పరమేశ్, మాస్టర్లు సాయికుమార్, అంజయ్య, మంజుల అభినందించారు.

డబుల్ బెడ్‌రూంవాసుల నీటి సమస్య పరిష్కారం

కీసర, జనవరి 21: కీసరలోని డబుల్ బెడ్‌రూం వద్ద స్వచ్ఛందంగా బోరు వేయించి.. కాలనీవాసులకు నీటి సమస్యను తీర్చానని కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా కీసర ప్రజల సమస్యల కోసం ఎన్ని నిధులైనా వెచ్చించి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్‌విండో వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మచ్చాని జంగయ్యయాదవ్, నాయకులు ఆనబోయిన జంగయ్య ముదిరాజ్, కీసరగుట్ట ట్రస్టు బోర్డు మెంబర్ రాగుల రమేశ్‌ముదిరాజ్, నాయకులు ఎం.లక్ష్మీనారాయణ, సాధిక్, ఎర్ర సాయులు, వెంకటేశ్ గౌడ్, పుట్ట శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, శీలం శ్రీనివాస్; పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కీసర, జనవరి 21: కీసరలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఆదివారం 104వవారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీర్యాల్‌కు చెందిన శివలింగాల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాలను సమర్పించి.. నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం మండల అంబేద్కర్ సంఘం నేతలందరూ శ్రీనివాస్‌గౌడ్‌కు అంబేద్కర్ ఫొటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు మొరుగు రవీందర్, ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షుడు బక్కని కుమార్, సంఘం నేతలు శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి వేడుకలు..

ఘట్‌కేసర్, జనవరి 21: ఘట్‌కేసర్‌లో బొడ్రాయి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్, కుల సంఘాల ప్రతినిధులు, మాజీ ఎంపీపీ బండారి దాసు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుల వృత్తుల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులను సన్మానించారు.

తెలంగాణభవన్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ నేతలు

ఉప్పల్, జనవరి 21 : తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ సమీక్షా సమావేశానికి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈమేరకు తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశానికి హాజరై, పార్లమెంట్ ఎన్నికలపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్‌రెడ్డి, మాస శేఖర్, మహమూద్, చేర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటురు నమోదును వినియోగించుకోవాలి

మేడ్చల్, జనవరి 21 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ టీఎస్ వీఎన్ త్రిల్లేశ్వర్ రావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమ తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 18 ఏండ్లు నిండిన యువతతో పాటు మార్పులు, చేర్పులు, తొలగింపుకు కూడా అవకాశం కల్పించామన్నారు. ఓటరు నమోదు, తొలగింపు, సవరణ అవసరమైన 6, 7, 8 ఫారాలు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

ఓటరు నమోదును పరిశీలిస్తున్న కమిషనర్ త్రిల్లేశ్వరావు

సంస్కృతి టౌన్‌షిప్‌లో క్రీడాపోటీలు

పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడల్లో రన్నింగ్ చేస్తున్న చిన్నారులు

ఘట్‌కేసర్, జనవరి 21: జనవరి 26ను పునస్కరించుకొని పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలను అసోసియేషన్ అధ్యక్షుడు,పోచారం మున్సిపాలిటీ 12వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు ప్రారంభించారు. పిల్లలు, మహిళలకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, సీనియర్ సిటిజన్స్‌కు స్పీడ్‌వాకింగ్ తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, పిల్లలు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

వీధి కుక్కలను అటవీ ప్రాంతానికి తరలింపుపై కేసు

మేడ్చల్, జనవరి 21 : గ్రామంలోని వీధి కుక్కలను అటవీ ప్రాంతానికి తరలించిన గ్రామ సర్పంచ్, కార్యదర్శిపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శామీర్‌పేట మండలం, మురహరిపల్లి గ్రామంలో ఉన్న వీధి కుక్కలను గ్రామ సర్పంచ్ భాస్కర్, కార్యదర్శి గ్రామం నుంచి అటవీ ప్రాంతానికి తరలించారు. ఈ నెల 9న విషయం తెలుసుకున్న స్ట్రే యానిమ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంస్థ పీసీఏ మేనేజర్ గౌతమ్, పీసీఏ అసిస్టెంట్ లక్ష్మిప్రసన్న గ్రామ సర్పంచ్‌ను ఈ విషయంపై ఆరా తీయగా గ్రామంలో వీధి కుక్కల బెడద ఉన్నందున అటవీ ప్రాంతానికి తరలించినట్లు ఒప్పుకున్నారు. కుక్కలను వదిలిపెట్టిన ప్రాంతాన్ని సందర్శించిన వారు.. అక్కడ కుక్కలు ఆహారం, నీరు లభించక మరణించే స్థితికి చేరుకున్నాయని గుర్తించారు. దీంతో లక్ష్మి ప్రసన్న మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎలాంటి సంరక్షణ చర్యలు లేకుండా కుక్కలను తరలించిన సర్పంచ్, కార్యదర్శిపై జంతు చట్టం ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు.

తలనొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

పీర్జాదిగూడ, జనవరి21: తలనొప్పి భరించలేక ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ బుద్ధానగర్ కాలనీలో నివాసం ఉంటున్న చిట్టిమల్లె వీరేశం కుమారుడు బాలరాజు (20) స్థానికంగా ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుకుంటూ పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. అతను కొన్ని నెలల నుంచి తలనొప్పితో బాధ పడుతున్నాడు. తలనొప్పి భరించలేక మనస్తాపానికి గురైన బాలరాజు ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

కట్టమైసమ్మ ఆలయంలో పూజలు

శామీర్‌పేట, జనవరి 21 :మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆదివారం సిద్దిపేటకు వెళ్తూ శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ అనితలాలయ్య, దళితసేనా మండల ప్రధాన కార్యదర్శి నీరుడు బాలేశ్, మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

ఉప్పల్ సీఐకి సత్కారం

ఉప్పల్, జనవరి 21 : ఉప్పల్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎలక్షన్‌రెడ్డిని ఆదివారం ఉప్పల్ జర్నలిస్టులు కలిశారు. ఈమేరకు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకట్రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, నరోత్తంరెడ్డి, సురేశ్‌కుమార్, సాగర్, కిశోర్, రాజు, శ్రావణ్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు..

పీర్జాదిగూడ, జనవరి 21 : మేడిపల్లి పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.గోవిందరెడ్డిని ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వెంకట్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, అనంతరెడ్డి, కొడెపోచయ్య ఉన్నారు.

శ్రీ మల్లన్న యాదవ సంఘం కార్యవర్గం

నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న కాంగ్రెస్‌నేత తోటకూర జంగయ్య

జవహర్‌నగర్, జనవరి 21: శ్రీ మల్లన్న యాదవ సంఘం అధ్యక్షుడిగా అశోక్‌యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం బాలాజీనగర్ శ్రీ వరాల మల్లన్న దేవాలయం ఆవరణలో శ్రీ యాదవ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్షుడిగా వడితం అశోక్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా మల్లెపూల రామకృష్ణయాదవ్, జాయింట్ సెక్రటరిగా గొల్ల శ్యామ్‌యాదవ్, కోశాధికారిగా రాజుయాదవ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, గొల్లకుర్మ సహకార సంఘం అధ్యక్షుడు మండల సురేందర్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గణపతి హోమం

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరగనున్న సందర్భంగా ఆదివారం మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్రనగర్ కాలనీలో గణపతి హోమం, గాయత్రీ హోమంను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

– మేడ్చల్, జనవరి 21

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION OF TELANGANA AT HYDERABAD
I.A No. 2055 of 2023
IN
F.A No. 257 of 2023

Between:
Dr. S. Ponnalatha & two others ...Petitioner/Appellant/Opp. Parties
AND
K. Swamy & two others ...Respondents/Respondents/Complainants

To,
1. K. Swamy S/o K. Yadaiah, Aged about 29 years, Occ: Pvt. Employee.
2. K. Shailaja W/o K. Swamy, Aged about 25 years, Occ: Housewife .
3. Baby Sriman, rep by his mother as Natural Guardian, K. Shailaja W/o K. Swamy ...Respondents/Respondents/Complainants

All resident of : Plot No. 43, Rajeswari Nagar Colony, Saket Road, Near Landmark Apartments, Kapra, ECIL-500 062. The Petitioner/Appellant/Opp. Parties Dr. S. Ponnalatha filed IA No. 2055/2023 in FA No. 257/2023, before the Hon'ble State Consumer Disputes Redressal Commission, Telangana at Hyderabad against the above respondents. The Hon'ble court directed us to takeout personal notice to respondents no 1 to 3. The notices sent to your address were returned unserved with endorsement "no such person on this address" whereupon this Hon'ble Commission as has directed to take out notice to you through substituted service. Please take notice that IA No. 2055/2023 in FA No. 257/2023 is posted on 01/02/2024 for your appearance, either in person or through counsel, for counter and disposal on the aforementioned date failing which the matter would be decided ex-parte on merits.

//BY ORDER OF THE COURT//

Date: 21/01/2024, Place: Hyderabad
Sd/- D.DEVENDER RAO
Advocate
Plot No. 107, Road No.1, Dhanalaxmi Society, Mahendra Hills, East Marredpally, Secunderabad-500 026. Mob No: 98480 36868